# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 6.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA Supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 131 ‖ వెల (Price) రూ.6.50

పంచమి

బుధవారం, సూర్యోదయం: 6-17, సూర్యాస్తమయం: 5-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 12-41 వరకు. నక్షత్రం: మూల ఉదయం 10-59 వరకు, తదుపరి పూర్వాషాఢ. వర్జ్యం: ఉదయం 9-20 నుంచి ఉదయం 11-01 వరకు. రాహుకాలం: పగలు 11-59 నుంచి పగలు 1-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-36 నుంచి పగలు 12-22 వరకు. అమృతకాలం: లేదు. విశాఖ కార్తె ఉదయం 8-46 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ట్రంప్ జోరా.. కమల హోరా?



**ఉత్కంఠగా అమెరికా ఎన్నికలు**

**బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ప్రజాతీర్పు**

**ఫలితాల వెల్లడికి నాలుగైదు రోజులు**

› 7





హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర ఆటోడ్రైవర్స్ యూనియన్ జేఏసీ అధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు తరలివచ్చిన ఆటోడ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న కేటీఆర్

# పస్తులుంచుడేనా.. మార్పు?

## కాంగ్రెస్ పాలనలో రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్లు.. ఈఎంఐలు, అద్దెలు, ఫీజులు కట్టలేక అరిగోస

- రేవంత్ సర్కార్ వచ్చాకే ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు
- ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది?
- ప్రతినెలా 5వేలు.. థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ సర్కారే ఇవ్వాలి
- ఆటోఅన్నలు తలుచుకుంటే బాషా సినిమా చూపిస్తరు
- సెక్యూరిటీ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ తిరగగలడా?
- సీఎం బయటకు రావద్దని కాంగ్రెస్ నేతలే చెప్తున్నరు
- హక్కుల సాధనకు జెండాలు, ఎజెండాలు ఒక్కటవ్వాలి
- జైల్లో పెట్టినా గొంతెత్తుతం.. మహాధర్నాలో కేటీఆర్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 5 ( నమస్తే తెలంగాణ ): మార్పు అంటూ కాంగ్రెసోళ్లు తెలంగాణ ప్రజల కొంప ముంచారని, గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ వచ్చాకనే ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు చూస్తున్నామని, ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు అంటే పస్తులుంచుడేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేదాకా ప్రజల తరపున పోరాడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు. ఎన్ని కేసులు పెట్టినా.. జైల్లో వేసినా జనం కోసం గొంతెత్తుతూనే ఉంటామని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్ర ఆటోడ్రైవర్స్ యూనియన్ జేఏసీ అధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో మంగళవారం › 2వ పేజీలో

### కాంగ్రెస్‌ను నమ్మి అప్పుల పాలైనం



కాంగ్రెస్‌ను నమ్మి ఇప్పుడు అప్పులపాలైనం. ఉచిత బస్సుల పుణ్యమా అని ఆటోలకు గిరాకీ లేక మా బతుకులు రోడ్డునపడ్డయ్. రోజు మొత్తంలో రూ.400 కూడా వస్తలేవు. మా కుటుంబాలను ఎట్ల పోషించుకోవాలె? ఇంటి కిరాయిలు, స్కూల్ ఫీజులు, లోను డబ్బులు ఎట్ల కట్టాలె? ఎన్నికల్లో కాంగ్రెస్ అనేక హామీలిచ్చి ఇప్పటి వరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదు.

-కే వీరయ్య, ఆటోడ్రైవర్

# రేవంత్ ఫెయిల్.. రియల్ ఢమాల్

- హైడ్రా పేరుతో సర్కార్ బ్లాక్‌మెయిల్ దందా
- పదకొండు నెలల్లో ఒక్క మంచి నిర్ణయంలేదు
- కేసీఆర్ హయాంలోనే భూములకు విలువ
- సంక్షోభం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన
- కాంగ్రెస్ పాలనలో మార్పు మంచిగున్నదా?
- ప్రభుత్వాన్ని రియల్ ఏజెంట్లు ప్రశ్నించాలి
- ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంపై పోరాడుతాం

**తెలంగాణ రియల్టర్స్ ఫోరం సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్**



శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రియల్టర్స్ ఫోరం ముఖ్యులతో కేటీఆర్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌రంగం అస్తవ్యస్థం కావడానికి రేవంత్‌రెడ్డి అసమర్థపాలననే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ నగరంలో తెలంగాణ రియల్టర్స్ ఫోరం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో పాటు ఎన్నో ఎన్నో భూ ఉద్యమాలకు తెలంగాణ కేంద్రంగా ఉందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీకి రంగారెడ్డి జిల్లా, మహబూబ్‌నగర్‌లో చాలాకాలం పట్టుదొరికేది కాదని.. ఇందుకు తెలంగాణ వస్తే భూముల ధరలు తగ్గుతాయని చేసిన ప్రచారమే కారణమని అన్నారు. తెలంగాణ ఏర్పడితే భూముల విలువ పెరుగుతుందని చెప్పడానికి తమకు చాలా సమయం పట్టిందని గుర్తు చేశారు. ఎన్నో వాదనలు.. మరెన్నో అనుమానాల మధ్యన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ఆ రోజే › 2వ పేజీలో

## బట్టలుతికేందుకు తీసుకెళ్లి గ్యాంగ్ రేప్!

**గొంతు నులిమి చంపే యత్నం**

**మధురానగర్‌లో అఘాయిత్యం**

**పోలీసుల అదుపులో నిందితుడు.. మరో ఇద్దరు పరార్** › 2

**నిందితులంతా యూపీ పెయింటర్లు**

## ఏవీ ఫిస్టులా సర్జరీల్లో నిమ్స్ రికార్డు

**పది నెలల్లో వెయ్యి శస్త్రచికిత్సలు**

**వైద్యుల బృందాన్ని అభినందించిన డైరెక్టర్ డాక్టర్ బీరప్ప** › 3

## ఆర్ఆర్‌బీలు › 8 మరో 15 ఔట్!


**తెలంగాణ, ఏపీ సహా ఆయా రాష్ట్రాల్లో విలీనం కానున్న గ్రామీణ బ్యాంకులు**

**కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కసరత్తు**

## అన్ని ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు

**'ఉమ్మడి ప్రయోజనాల' పేరుతో ప్రభుత్వాలు సేకరించడానికి వీల్లేదు**

**సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు** › 8






# నేడు రాడేల రాహుల్?



## నాడు హామీలిచ్చి.. ఇప్పుడు ముఖం చాటేసిన వైనం

- నిరుద్యోగులు కోరినా అశోక్‌నగర్ రాలే
- ఎన్నికలయ్యాక పట్టించుకోని కాంగ్రెస్
- తాజా పర్యటనలో పోలీసుల మోహరింపు
- నిరుద్యోగులు బయటకు రాకుండా పహారా

హైదరాబాద్/సిటీబ్యూరో, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ముందు నిరుద్యోగుల వద్దకు వచ్చిన రాహుల్‌గాంధీ అరచేతిలో వైకుంఠం చూపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు అందిస్తామని నాడు ఉపన్యాసాలు ఇచ్చారు. ఒక్కో అభ్యర్థి భుజాన్ని తడుతూ తానున్నానని నమ్మబలికించారు. నాడు అశోక్‌నగరంతా రాహుల్ కోసం › 11వ పేజీలో



హైదరాబాద్‌లో రాహుల్ పర్యటన నేపథ్యంలో ఇందిరాపార్క్ నుంచి అశోక్‌నగర్ వైపు మోహరించిన పోలీసు వాహనాలు

**నవంబర్ 25, 2023**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో పర్యటించారు. నిరుద్యోగులను కలిసి అండగా ఉంటానని హామీ నిచ్చారు. ఉద్యోగాల భర్తీ విషయంలో నాటి ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చాక బావర్చి హోటల్‌లో బిర్యానీ తిందామంటూ వారికి చెప్పారు.

**నవంబర్ 5, 2024**

రాహుల్‌గాంధీ హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా తమను కలుసుకునేందుకు మరోసారి అశోక్‌నగర్‌కు రావాలంటూ నిరుద్యోగులు కోరారు. ప్రస్తుత ప్రభుత్వం తమను పెడుతున్న ఇబ్బందులను వినాలని వారు చేసిన విజ్ఞప్తిని ఆయన పట్టించుకోలేదు. కేవలం ఓ సమావేశానికి హాజరై ఆయన వెనుదిరిగారు. ఆయను కలిసేందుకు ప్రయత్నించిన పలువురు నిరుద్యోగులను పోలీసులు బయటకు రాకుండా నిర్బంధించారు.

# వెంటిలేటర్‌పై గురుకులం!

**వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్**

**60మంది విద్యార్థినులకు అస్వస్థత**

**విద్యార్థినుల తల్లిదండ్రుల్లో ఆందోళన**



నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిని పరామర్శిస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్

- నిమ్స్‌లో చేరిన ముగ్గురు.. వెంటిలేటర్‌పై ఓ విద్యార్థిని
- పరామర్శించిన మాజీ మంత్రులు హరీశ్, కొప్పుల ఈశ్వర్
- ఘటన జరిగిన ఐదో రోజుకు స్పందించిన సర్కారు
- వెంటనే నిమ్స్‌కు పరుగెత్తిన మంత్రులు సురేఖ, పొన్నం
- పండుగ అప్పాలు తినడం వల్లేనంటూ సురేఖ నిందలు

మంచిర్యాల, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ పాలనలో గురుకులాలు భ్రష్టుపట్టిపోయాయి. సంక్షేమ హాస్టళ్లంటేనే విద్యార్థుల్లో వణుకుపుడుతున్నది. వరుస ఘటనలతో తల్లిదండ్రులూ భయపడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫుడ్‌పాయిజన్‌తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవ్వగా.. ఓ విద్యార్థి మృతి చెందడమే అందుకు కారణం. 11 నెలల పాలనలో గురుకులాల్లో వివిధ ఘటనల్లో పలువురు విద్యార్థులు మృతి చెందారు. ఫుడ్‌పాయిజన్‌తో యాదాద్రి భువనగిరి గురుకుల పాఠశాలలో › 10వ పేజీలో



ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు

# ధాన్యం ఎప్పుడు కొంటరు?

## గాంధీభవన్‌కు కాంగ్రెస్ నేత గుంటి మొగిలి ఫోన్

జగిత్యాల రూరల్, నవంబర్ 5: వరి కోతలు మొదలై చాలా రోజులవుతున్నదని, ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభిస్తారని జగిత్యాల మండల కాంగ్రెస్ నాయకుడు గుంటి మొగిలి కాంగ్రెస్ పార్టీ పెద్దలను ప్రశ్నించారు. మంగళవారం నేరుగా గాంధీభవన్‌కు ఫోన్ చేసి.. రైతులు పంటలను కొనుగోలు కేంద్రాలకు తెచ్చినా కొనడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఫోన్‌కాల్ రిసీవ్ చేసుకున్న గాంధీభవన్ వర్గాలు.. ఫిర్యాదు చేసిన ప్రతి అంశాన్నీ పీసీసీ అధ్యక్షుడికి వివరిస్తామని, రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా › 3వ పేజీలో

**అసైన్డ్ భూమి | అగ్రిమెంట్‌లు | ఎఫ్ఐఆర్‌లు**

# బిగ్ దందాలో దారుణాలెన్నో!

› 10



- ఒకే అంశంపై 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు.. ఆన్‌లైన్‌లో ఒకటి, కోర్టుకిచ్చింది మరోటి
- తొలి ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేర్పులు.. తహసీల్దార్ పేరిటా 2 రకాల ఫిర్యాదులు
- ఒకేసారి ఇచ్చినట్టుగా సీఐ రిసీవ్డ్ నోట్‌లు

**బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్**

# నేటి నుంచి కులగణన


- 6 నుంచి 8 వరకు ఇండ్ల జాబితా › 11
- 9 నుంచి కుటుంబ వివరాల నమోదు
- సర్వే వివరాల సేకరణకు 30 రోజుల గడువు
- 80 వేల మంది ఎన్యూమరేటర్ల నియామకం
- మండలాలవారీగా వివరాల కంప్యూటరీకరణ

## ఒంటిపూటే బడులు!

**కుల గణన సర్వే విధుల్లో టీచర్లు** › 11

**ఫలితంగా సగంపూటే ప్రైమరీ స్కూళ్లు**

## కులమతాలు చెప్పకుంటే ప్రత్యేక కాలమ్స్!



పిటిషనర్ల వినతులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం › 11

## కర్ణాటకలో లిక్కర్ స్కామ్! › 7

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో మరో కుంభకోణం
- అక్రమాల విలువ రూ.700 కోట్లు పైమాటే
- ఒక్కో బార్ లైసెన్స్‌కు రూ.75 లక్షల లంచం
- అధికారుల బదిలీలకూ రూ.లక్షల్లో వసూలు
- కీలక సూత్రధారి ఎక్సైజ్ మంత్రి తిమ్మాపుర్
- కర్ణాటక వైన్ మర్చంట్స్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు.. గవర్నర్, లోకాయుక్తకు ఫిర్యాదు
- లంచం సొమ్ము ఎన్నికల్లో వాడారని విమర్శలు
- టీప/డీప స్కామ్‌లోనూ నిందితుడిగా తిమ్మాపుర్